ఉద్యమానికి ఊపిరిపోసిన ధన్యజీవి

● బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



సాయిచంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20: తెలంగాణ ఉద్యమానికి తన ఆటపాటతో ఊపిరిపోసిన ధన్యజీవి సాయిచంద్ అని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణాధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పట్టణ కార్యవర్గం ఆధ్వర్యంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి స్వగృహంలో సాయిచంద్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సాయిచంద్ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఉపన్యాసాలకు ప్రభావితుడై తెలంగాణ రాష్ట్రసాధనకు తన ఆట, పాటతో ప్రజలను చైతన్యం చేశారన్నారు. ఒక గొప్ప గాయకుడిని కోల్పోవడం తెలంగాణకు తీరనిలోటని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, కౌన్సిలర్లు కృష్ణ, నాగన్నయాదవ్, రవి, గులాం ఖాదర్, మైనార్టీ అధ్యక్షుడు జోహెబ్ హుస్సేన్, ఇతర నాయకులు అశోక్, డానియేలు, నీలస్వామి, తిరుమల్, పాషా, ఆరీఫ్, రాంచందర్ తదితరులు ఉన్నారు.

సాయిచంద్ ఆశయ సాధనకు కృషి

● రజనీసాయిచంద్
● ఘనంగా సాయిచంద్ జయంతి

అమరచింతలో మాట్లాడుతున్న రజనీ సాయిచంద్

కొత్తకోటలో కేక్ కట్ చేస్తున్న సాయిచంద్ సతీమణి రజని

అమరచింత, సెప్టెంబర్ 20: తెలంగాణ మలిదశ ఉద్యమ కేరటం అమరచింత ముద్దబిడ్డ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ దివంగత సాయిచంద్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరం కృషి చేద్దామని సాయిచంద్ సతీమణి రజనీసాయిచంద్ పేర్కొన్నారు. శుక్రవారం అమరచింతలో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు సాయిచంద్ జయంతి నిర్వహించగా.. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, బీఆర్ఎస్ నాయకులు నాగభూషణం గౌడ్, నర్సింహులుగౌడ్, రాజేందర్‌సింగ్, కౌన్సిలర్ లెనిన్, అభిమానులు శేఖర్, రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితజాతికి తీరనిలోటు

మదానపురం, సెప్టెంబర్ 20: సాయిచంద్ మృతి దళితజాతికి తీరనిలోటని ఆయన సతీమణి రజనీసాయిచంద్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సాయిచంద్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రజనీసాయిచంద్ పాల్గొని కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య, జయంతమ్మ, తిరుపతయ్య, మాసన్న, రామ్‌నారాయణ, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, సెప్టెంబర్ 20: తెలంగాణ సాధనకు తన పాటల ద్వారా రాష్ట్ర ప్రజలను ఉద్యమం వైపు నడిపించిన రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ సాయిచంద్ జయంతి వేడుకలను శుక్రవారం పట్టణంలోని చౌరస్తాలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సాయిచంద్ సతీమణి రజని ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ ఎంపీపీ గుంతమౌనిక, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

ఘనంగా మాజీ ఎమ్మెల్యే రావుల పుట్టిన రోజు వేడుకలు

వనపర్తి టౌన్/కొత్తకోట, సెప్టెంబర్ 20: అలంపూర్ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కానాయపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రావుల రవీంద్రనాథ్‌రెడ్డిని కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ప్రశాంత్, బాలమణెమ్మ, మాజీ ఎంపీపీ గుంతమౌనిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా, మాజీ ఎమ్మెల్యే ఆల

నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ● రాయితీ గ్యాస్‌ప్రాసీడింగ్స్ అందజేత

మల్దకల్‌లో ప్రాసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరు/మల్దకల్/గట్టు, సెప్టెంబర్ 20: బడుగు, బలహీన, నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదిక భవన్‌లో మహిళలకు రాయితీ గ్యాస్ సిలిండర్ ప్రాసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే బండ్ల అందజేశారు. అలాగే మల్దకల్ మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన క్యాక్రమంలో మండలంలోని 4,402 మంది మహిళలకు పత్రాలను అందజేశారు. అలాగే మండలంలో బిగ్ టీవీ చానెల్ అండ్ శక్తి మదర్ చైల్డ్ హాస్పిటల్ వారు నిర్వహించి మెగా హెల్త్ క్యాంప్‌ను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. గట్టు మండలకేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం మహాలక్ష్మి పథకం మహిళలకు గ్యాస్ సిలిండర్ రాయితీ పత్రాలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకటేశ్, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, మాజీ జెడ్పీచైర్మన్ బండారి భాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గబ్బిలాలకు నిలయంగా వంద పడకల దవాఖాన

● బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు పల్లయ్య

దవాఖాన వద్ద బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వపల్లయ్య

ఉండవెల్లి, సెప్టెంబర్ 20: ప్రజల ఆరోగ్యం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం దవాఖానలను నిర్మిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గబ్బిలాలకు నిలయంగా అలంపూర్ చౌరస్తాలోని వంద పడకల దవాఖానను మార్చిందని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వ పల్లయ్య విమర్శించారు. మండలంలోని అలంపూర్ చౌరస్తాలోని వంద పడకల దవాఖానను కుర్వ పల్లయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం అలంపూర్ చౌరస్తాలో వంద పడకల దవాఖానను రూ.21కోట్లతో అత్యాధునిక వసతులతో నిర్మించిందని పేర్కొన్నారు. వంద పడకల దవాఖానను అప్పటి మంత్రులు ప్రారంభించినా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు సిబ్బందిని నియమించి ప్రజలకు అందుబాటులోకి తీసురావడంలేదని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలకు సరైన వైద్యం లేక ఏపీకి వెళ్లి వైద్యం చేయించుకునే దుస్థితి నెలకొన్నదన్నారు. పార్టీలను పక్కకు పెట్టి సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు.

వడ్డేపల్లి మండలంలో పంటల పరిశీలన

వడ్డేపల్లి, సెప్టెంబర్ 20: మండలంలోని రామాపురం, జిల్లెడదిన్నెలో రైతులు సాగు చేసిన పత్తి, కంది పంటలను ఏఈవో భరత్‌సింహా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సమగ్ర సస్యరక్షణపై వివరించారు. అలాగే శనివారం జిల్లెడదిన్నెలో ఉదయం 7గంటలకు నానో యూరియా, నానో డీఏపీపై నిర్వహించనున్న అవగాహన కార్యక్రమానికి రైతులు హాజరై విజయవంతం చేయాలని ఏఈవో పిలుపునిచ్చారు.

ఓటరు జాబితాలో గందరగోళం

రాజోళి, సెప్టెంబర్ 20: మండల కేంద్రంలో ఓటరు సవరణలో భాగంగా జాబితా తయారీలో గందరగోళంగా పేర్లు ఉన్నాయని స్థానికులు శుక్రవారం కలెక్టర్ సంతోష్‌ను కలిసి సమస్యను విన్నవించారు. ఓటరు లిస్టు వార్డుల ప్రకారంగా తయారు చేయడంలో ఒక కుటుంబానికి సంబంధించిన ఓట్లు వేరే వార్డులో రావడంతో ఆందోళన వ్యక్తం చేశారు. సరైన క్రమంలో వార్డులవారీగా ఓటర్ల జాబితా వచ్చేలా చూడాలని ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శిని గ్రామస్తులు నిలదీశారు. అంతేకాకుండా జిల్లా అధికారులను సంప్రదిస్తూ డీఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కొనుగోలు కేంద్రాలు పక్కాగా ఉండాలి

● వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20: వరిధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో వరి కొనుగోలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసారి సన్నరకం వడ్లు క్వింటాకు రూ.500చొప్పున ప్రభుత్వం అదనంగా ఇస్తుందని, నవంబర్ మొదటివారం నుంచి కోతలు ప్రారంభమై కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి జీపీలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఐకేపీ, మెప్మా, మహిళా సంఘాలకు కేంద్రాలను కేటాయించాలని సూచించారు. దొడ్డు, సన్నరకం వేర్వేరుగా కొనుగోలు చేసేలా సిబ్బందికి పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేశ్, డీఏవో గోవిందనాయక్, సివిల్ సప్లయ్ అధికారి విశ్వనాథం, ఇర్రాన్, గ్రామీణ శాఖ అధికారి ఉమాదేవి, మార్కెట్ అధికారి స్వరణ్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

మెడికల్ కళాశాలను అప్పగించాలి

మెడికల్ కళాశాల బాలికల వసతి గృహ భవనాన్ని అక్టోబర్ 1వతేదీ వరకు పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం మర్రికుంటలో నూతనంగా నిర్మిస్తున్న కళాశాల వసతి గృహ నిర్మాణ పనులు, పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ భవనాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్టోబర్ 1నాటికి సకల సౌకర్యాలతో కూడిన వసతి గృహ భవనాన్ని అప్పగించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలలో వసతి గృహ భవనాలకు అవసరమైన మరమ్మతులు పూర్తిచేయాలని ఆర్ఆండ్‌బీ డీఈని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ ఆండ్‌బీ డీఈ సీతారామస్వామి, మధు, కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

పునరావాస కేంద్రాల్లో పనులు పూర్తి చేయాలి

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల, సెప్టెంబర్ 20: జిల్లాలోని పునరావాస కేంద్రాల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో పునరావాసం, పునరావాస కేంద్రాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో త్వరగా ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా చిన్నోనిపల్లి, నాగర్‌దొడ్డి నిర్వాసితులను ఆర్‌అండ్‌ఆర్ సెంటర్లకు వెంటనే తరలించాలన్నారు. బాధిత కుటుంబాలకు భూములను కేటాయించి, ప్లాట్లు, భవనాలు, పునరావాసం కోసం షిఫ్టింగ్, శ్రమ చార్జీలు, రోడ్లు, తాగునీరు, విద్యుత్‌వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. నెట్టెంపాడ్ ప్రాజెక్టు పరిధిలోని గట్టు మండలంలోని ఆలూరులో భూమి స్వాధీనం, ప్రహరీ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, చిన్నోనిపల్లిలో అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల, విద్యుత్ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ర్యాలంపాడ్ ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో పెండింగ్ పనులు పూర్తిచేయాలన్నారు. జూరాల ప్రాజెక్టు పరిధిలో ధరూర్ మండలంలోని నాగర్‌దొడ్డిలో విద్యుత్, అంతర్గత రోడ్లు, పంచాయతీ, పాఠశాల భవనాలను పూర్తిచేయాలని సూచించారు. రేవులపల్లి, గార్లపాడు, ఉప్పేర్‌లో పెండింగ్ పనులు ఉంటే త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు, ఆర్డీవో రాంచందర్, ఇరిగేషన్ ఈఈ రహీముద్దీన్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్‌రెడ్డి, గ్రిడ్ ఈఈ పరమేశ్వరి, తాసీల్దార్ సరితారాణి, డిప్యూటీ తాసీల్దార్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

మల్లమ్మకుంట రిజర్వాయర్ స్థల పరిశీలన

వడ్డేపల్లి, సెప్టెంబర్ 20: తుమ్మిల్ల ఎత్తిపోతల పథకం ఫేస్-2లో భాగంగా తనగల సమీపంలో ఏర్పాటు చేయనున్న మల్లమ్మకుంట రిజర్వాయర్ ఏర్పాటు స్థలాన్ని శుక్రవారం కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు పరిశీలించారు. రైతులకు చెందిన 507ఎకరాలు, 60ఎకరాలు ప్రభుత్వ భూమి రిజర్వాయర్ నిర్మాణంలో కోల్పోతున్న రైతుల్లో ఎక్కువ శాతం నిరుపేద దళితులే ఉన్నందున, తాము పేదవారమని, తమకు పరిహారం ఎక్కువగా ఇప్పించాలని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తామని రైతులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాసీల్దార్ జోషి, ఆర్ఐ ఆంజనేయులు, ఆర్టీఎస్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, దివాకర్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో సర్వే

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20: జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో శుక్రవారం ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో తక్షణమే స్కానింగ్ యంత్రం, వైద్య సిబ్బంది, మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. సాయిలీల, కవిత, ఉమా తదితరులు ఉన్నారు.

బాలభవన్‌లో యూడైస్‌పై అవగాహన

గద్వాల టౌన్, సెప్టెంబర్ 20: జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో ధరూరు, గద్వాల, కేటీదొడ్డి మండలాల ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలకు యూడైస్ 2024పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మూడు మండలాల ఎంఈవోలు పాల్గొని ప్రభుత్వానికి తప్పులేని నివేదికలు పంపాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలి

● డీఆర్డీవో నర్సింగరావు

దుస్తులు అందజేస్తున్న డీఆర్డీవో నర్సింగరావు

అయిజ రూరల్, సెప్టెంబర్ 20: విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని డీఆర్డీవో నర్సింగరావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురం యూపీఎస్‌లో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపాలని, చదువుతో పిల్లలకు బంగారు భవిష్యత్ వస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని చెప్పారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య, ఏవో జనార్దన్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు చూపించాలి

ఆత్మకూరు, సెప్టెంబర్ 20: 2008లో స్వర్ణసుధాకర్‌రెడ్డి హయాంలో పట్టాలు పంపిణీ చేసిన పేదలందరికీ వెంటనే ఇండ్ల స్థలాలు చూపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్, సీనియర్ నాయకుడు మహెమూద్, మండల కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నాయబ్ తాసీల్దార్ ప్రసాద్‌కు అందజేశారు.

సురక్షిత వాతావరణంలో పెరగాలి

అలంపూర్, సెప్టెంబర్ 20: బాల్యంలో చిన్నారులు సురక్షిత వాతావరణంలో పెరగాలని.. అందుకు తల్లిదండ్రులు బాధ్యతలు తీసుకుని వారిని ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చి దిద్దాలని అలంపూర్ ఇన్‌చార్జ్ ఎస్సై బాషా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బుక్కాపురం ఉన్నత పాఠశాలలో మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సరైన ఓటరు జాబితాకు సహకరించాలి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20: సరైన ఓటరు జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని అదనపు కలెక్టర్ నగేశ్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వార్డులవారీగా ముసాయిదా ఓటరు జాబితాను జీపీల్లో అందుబాటులో ఉంచానమిని అభ్యంతరాలుంటే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈనెల 26వ వరకు ఫిర్యాదులను స్వీకరించి 28న తుది ఓటరు జాబితా వెల్లడవుతుందన్నారు. దేవరకద్ర, ఆత్మకూరు, అమరచింత ప్రాంతాల్లో 10 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిప్రాదనలు వచ్చాయని, ఇంకేమైనా ఉంటే ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఆర్డీవో పద్మావతి, డీపీవో సురేశ్, తాసీల్దార్ కిషన్‌నాయక్, చాంద్‌పాషా, రఘునాథ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలి

● డీఈవో గోవిందరాజులు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20: విద్యార్థులు వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని డీఈవో గోవిందరాజులు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో జయచంద్ర మోహన్, డీఈవో గోవిందరాజు హాజరై మాట్లాడుతూ.. ఆహారపు అలవాట్లు, మంచిప్రవర్తనతో ప్రతిఒక్కరూ వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండడానికి పలు సూచనలు చేశారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత సాధించి లక్ష్యంతో పనిచేసి జీవితంలో ఉన్నతంగా రాణించాలన్నారు. పోస్టర్ మేళా కార్యక్రమ పోటీల్లో 83 పాఠశాలలు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. చిత్రలేఖనంలో మొదటి బహుమతి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన సాయివరుణ్, కంచిరావుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీను ద్వితీయ బహుమతి పొందారన్నారు. అనంతరం విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని చిట్యాల ఉన్నత పాఠశాలను శుక్రవారం డీఈవో గోవిందరాజులు సందర్శించారు. బోధన, తరగతుల నిర్వహణ, పాఠ్యాంశంలోని విషయాలపై విద్యార్థులను అడిగి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త శ్రీనివాసులు, హెచ్ఎం ఉమాదేవి, సైన్స్ ఫోరం సభ్యులు సాయిచందర్‌రెడ్డి, మల్లేశ్‌కుమార్, ఉపాధ్యాయులు గిరిరాజాచారి, సంజీవయ్య, రుద్రమ్మదేవి, రవి, దుర్గాచారి తదితరులు ఉన్నారు.

పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

గద్వాల టౌన్, సెప్టెంబర్ 20: జిల్లా దవాఖానలో టీజీ-ఎస్ఎస్ఎస్ విభాగంలో డీఎస్ఆర్‌సీ కౌన్సిలర్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ వినోద్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ, డిప్లొమా సైకాలజీ, సోషల్ వర్క్, సోషియాలజీ, ఆంత్రోపాలజీ, హ్యూమన్ డెవెలప్‌మెంట్ నర్సింగ్‌లో ఏడాది అనుభవం తర్వాత పీజీ డిగ్రీ డిప్లామ వర్కింగ్ ఫీల్డ్ కౌన్సిలింగ్, హెల్త్ సెక్టార్, ప్రేఫెరబ్లీ హెచ్ఐవీ ఎయిడ్స్, గ్రాడ్యుయేట్ సైకాలజీ నర్సింగ్‌లో మూడేండ్ల అనుభవం, గ్రాడ్యుయేషన్ ఆఫ్ వర్కింగ్ విద్యార్హతలు కలిగి ఉండి 21 నుంచి 45ఏండ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రటకన ప్రచురితమైనప్పటి నుంచి 15రోజుల్లోగా ఉదయం 10:30గంటల నుంచి సాయంత్రం 5గంల వరకు జిల్లా దవాఖానలో దరఖాస్తు చేరుకోవాలని తెలిపారు.

8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు

అయిజ, సెప్టెంబర్ 20: పట్టణంలోని గద్వాల రోడ్డులోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం బిగించారు. 20రోజుల కిందట సబ్‌స్టేషన్‌లో 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. శుక్రవారం 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను డీఈ (ఎంఎన్‌టీ) శేషగిరిరావు పర్యవేక్షణలో రెండు భారీ క్రేన్ల సహాయంతో బిగించారు. రెండు 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సహాయంతో అయిజ పట్టణానికి విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామని డీఈ తెలిపారు. జిల్లాలోని అన్ని సబ్‌స్టేషన్లలో విద్యుత్ అంతరాయం కలుగకుండా సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ఏడీఈ గోవిందు, ఏడీఈ (ఎంఎన్‌టీ) నాగరాజు, ఏఈ (ఎంఎన్‌టీ) నాగరాజు, సబ్ ఇంజినీర్ రాజేశ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదాయ వనరులపై దృష్టి పెట్టాలి

● జెడ్పీ సీఈవో కాంతమ్మ

గట్టు, సెప్టెంబర్ 20: గ్రామ పంచాయతీలు ఎప్పుడూ ప్రభుత్వాల నిధుల మీద ఆధారపడకుండా సొంత ఆదాయ వనరులపై దృష్టిపెట్టాలని జెడ్పీ సీఈవో కాంతమ్మ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో మాట్లాడుతూ.. ఇంటి పన్నులతోపాటు ఇతరత్రా వాటిపై పంచాయతీ కార్యదర్శులు దృష్టిపెట్టి ఆదాయ వనరులను సమకూర్చుకోవాలన్నారు. స్వచ్ఛత హేసేవా కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి చెత్త నుంచి ఎరువు తయారు చేసే విధంగా పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నయ్య, ఎంపీవో రవికుమార్, పీఎస్‌లు పాల్గొన్నారు.

విజయవంతమైన శాంతిర్యాలీ

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20: జిల్లా కేంద్రంలో ముస్లింలు నిర్వహించిన శాంతి ర్యాలీ విజయవంతమైంది. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 19న నిర్వహించాల్సి ఉండగా.. వినాయక నిమజ్జనాల దృష్ట్యా శుక్రవారం శాంతిర్యాలీ నిర్వహించారు. మిఠాయిలను చేసుకొని మహ్మద్ ప్రవక్త ఉపదేశాలను విన్నారు. అనం